**VESUVIUS plc**
**లంచం మరియు అవినీతి- వ్యతిరేక విధానం**

# లంచం మరియు అవినీతిని నిరోధించడానికి వ్యాపార ప్రవర్తన

---

| | |
|---|---|
| విధానం: | **లంచం మరియు అవినీతి- వ్యతిరేకం (ABC)** |
| కార్పొరేట్ బాధ్యత: | జనరల్ కౌన్సిల్ |
| వెర్షన్: | 2.1 |
| చివరిగా అప్‌డేట్ చేయబడింది: | అక్టోబర్ 2017 |

---

**ఈ విధానాన్ని Vesuvius plc. జనరల్ కౌన్సిల్ మరియు కంపెనీ సెక్రటరీ ఆఫీసు ఆమోదం లేకుండా సవరించరాదు.**

---

## పరిచయం

ఈ విధానం బిజినెస్ నైతిక ప్రవర్తనపై మార్గదర్శకాన్ని అందిస్తుంది మరియు అన్ని Vesuvius సంస్థలు కూడా నిష్పాక్షికంగా, పారదర్శకంగా మరియు సమగ్రతతో పనిచేస్తాయని చూపించడానికి Vesuvius నైతిక ప్రవర్తనా నియమావళిలో పేర్కొన్న సూత్రాలను అనుబంధీకరిస్తుంది.

ఈ విధానం ఉద్దేశ్యం:

- లంచం మరియు అవినీతిపై శూన్యక్షమత స్థితిని పాటించడం మరియు కొనసాగించడానికి సంబంధించి Vesuvius డైరెక్టర్లు, అధికారులు మరియు ఉద్యోగులు మరియు మాతో పనిచేసే వారందరికి బాధ్యతలు రూపొందించడం; మరియు
- లంచం మరియు అవినీతి సమస్యల్ని మేం ఏవిధంగా గుర్తించి, వ్యవహరిస్తాం అనే దానిపై మా కొరకు పని చేసేవారికి సమాచారం మరియు మార్గదర్శకత్వం కల్పించడం.

ఎలాంటి అసౌకర్యం కలిగినప్పటికీ, వ్యాపారం కోల్పోయినా లేదా Vesuviusకు అదనంగా ఖర్చులైనప్పటికీ లంచం చెల్లించడానికి ఎవరైనా నిరాకరించినట్లయితే, Vesuvius వారికి పూర్తిగా మద్దతు కల్పిస్తుంది. అయితే, అన్ని పరిస్థితుల్లో, మీకు లేదా ఇతర వ్యక్తి భద్రతకు ప్రమాదం కలిగించే సంభావ్యత ఉన్న ఎలాంటి చర్యలను మీరు విధిగా చేపట్టరాదు.

ఈ విధానం ఉల్లంఘించడం వల్ల తీవ్రమైన దుష్ప్రవర్తనకు దారితీస్తుంది, మరియు దీని ఫలితంగా అంతర్గత పరిశోధనకు మరియు ఉద్యోగం నుంచి తొలగించడం వరకు క్రమశిక్షణా పరిణామాలు ఉండవచ్చు. ఈ విధానం ఉల్లంఘించడం ఫలితంగా Vesuvius మరియు వ్యక్తులకు పరిణామాలకు తీవ్రంగా ఉంటాయి మరియు దీని ఫలితంగా జరిమానాలు మరియు/లేదా జైలుశిక్ష విధించవచ్చు.

Vesuvius డైరెక్టర్, అధికారి లేదా ఉద్యోగి లేదా Vesuvius తరపున పనిచేసే ఏ వ్యక్తి అయినా, ప్రవర్తనా నియమావళిని లేదా ఈ విధానం ఉల్లంఘించినట్లు మీరు అనుమానించినట్లయితే మీరు వెంటనే కంపెనీకి నివేదించాలి. అనుమానిత దుష్ప్రవర్తన నివేదించినందుకు ఉద్యోగి శిక్షించబడడు లేదా మరోవిధంగా నష్టపోడు.

**<u>పరిధి</u>**

ఈ విధానం వీరికి వరిస్తుంది:

- Vesuvius డైరెక్టర్‌లు, అధికారులు మరియు ఉద్యోగులు అందరికి, మరియు సముచితంగా ఉన్నచోట, Vesuvius తరుఫున సేవలందిస్తున్న తృతీయపక్షాలకు;
- వ్యాపారం ఎక్కడ నిర్వహిస్తున్నారు మరియు/లేదా వ్యాపార సంస్థ ఎక్కడ ఉన్నదనే దానితో సంబంధం లేకుండా Vesuvius గ్రూపు అంతటా, Vesuvius plc మరియు దాని సబ్సిడరీలతో సహా ("**Vesuvius**").

ఈ విధానంలో ఉండే సూత్రాలు విధిగా అన్ని దేశాలకు వర్తింప చేయాలి, ఒకవేళ స్థానికచట్టాలకంటే మరింత కఠినంగా ఉన్నప్పటికీ. ఈ విధానంకంటే స్థానిక చట్టాలు మరింత బలంగా ఉన్నచోట, అటువంటి స్థానిక చట్టాలకు విధిగా కట్టుబడి ఉండాలి.

Vesuvius నైతిక ప్రవర్తనా నియమావళి లేదా ఈ విధానంద్వారా మరోవిధంగా చేయడానికి నిషేధించబడ్డ వాటిని పూర్తి చేయడం కొరకు వ్యక్తిగత నిధులు ఉపయోగించడం ఎన్నడూ ఆమోదించబడదు.

## 1. విధానం నివేదిక

1.1 Vesuvius తన వ్యాపార నిర్వహణలో ఎలాంటి అవినీతి విధానాలను సహించదు.

1.2 Vesuviusలో ఎవరూ కూడా లంచానికి సంబంధించిన ఎలాంటి కార్యక్రమంలో పాల్గొనరాదు – అంటే ఆ వ్యక్తి ప్రవర్తన లేదా తీర్పుపై సముచితం కాని విధంగా ప్రభావం చూపించే విధంగా ఒక వ్యక్తి లేదా ప్రభుత్వ అధికారికి[1] డబ్బు, రివార్డ్, ఫేవర్ లేదా ప్రయోజనాన్ని అందించేందుకు మనం ఎన్నడూ వాగ్ధానం చేయరాదు.

1.3 అందువల్ల, Vesuvius డైరెక్టర్, అధిగారి లేదా ఉద్యోగి లేదా Vesuvius తరఫున వ్యవహరిస్తున్న తృతీయపక్షం[2] వీటిని చేయరాదు:

- ఏ వ్యక్తికైనా లంచ ఇవ్వడం;
- ఏ వ్యక్తి నుంచి అయినా లంచాన్ని ఆమోదించడం; మరియు/లేదా

[1] నిర్వచనాలు చూడండి.

[2] నిర్వచనాలు చూడండి.

- తృతీయపక్షం ద్వారా ఏదైనా లంచం ఇవ్వడం లేదా అందుకోవడం ద్వారా ఏదైనా పరోక్ష రూపంలో లంచం ఇచ్చే కార్యక్రమంలో పాల్పంచుకోవడం.

1.4 Vesuviusలో పని చేసే ప్రతి ఒక్కరూ కూడా మన వ్యాపార కార్యక్రమాలు అన్నీ కూడా అత్యధిక నైతిక ప్రమాణాలకు అనుగుణంగా చేయబడ్డాయని మరియు ఈ విధానం మరియు వర్తించే లంచం మరియు అవినీతి-వ్యతిరేక చట్టాలు అన్ని పాటించబడ్డాయని చూపించాలి.

## లంచం మిరయు అవినీతి ప్రమాదాలు

### 2. తృతీయపక్షాలు

***మార్గదర్శనం:** తృతీయపక్షాల[3] ద్వారా తీసుకున్న లంచాలకు Vesuvius బాధ్యత వహించవలసి రావచ్చు. అందువల్ల, Vesuvius వలే అదేవిధమైన నైతిక విలువలను ప్రదర్శించే తృతీయపక్షాలతో మాత్రమే వ్యాపారం చేయాలని Vesuvius వాంఛిస్తుంది.*

2.1 Vesuvius తరఫున పనిచేసే తృతీయపక్షాలు వర్తించే లంచగొండితనం మరియు అవినీతి వ్యతిరేక చట్టాలకు కట్టుబడి ఉండాలి. దీనికి అదనంగా, సాధారణంగా అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన నైతిక వ్యాపార ప్రవర్తన ప్రోత్సహించడానికి, ఈ విధానం గురించి తెలుసుకోవాలి.

2.2 ఈ విధానం లేదా అనువర్తించే లంచం మరియు అవినీతి వ్యతిరేక చట్టాలను మరోవిధంగా ఉల్లంఘించే చర్యలను Vesuvius తరుఫున వ్యవహరించే తృతీయపక్షాలు చేయరాదు.

2.3 ఏజెంట్‌లు, డిస్ట్రిబ్యూటర్‌లు మరియు ఇతర తృతీయపక్షాలు అన్నీ *కూడా ఏజెంట్‌లు మరియు తృతీయపక్షాలను నియమించే విధానానికి* అనుగుణంగా ఉండాలి మరియు విధిగా సముచితమైన తగిన జాగరూకత తనిఖీలు నిర్వహించాలి.

### 3. బహుమతులు, ఆతిథ్యం మరియు వినోదం (GH&E)

***మార్గదర్శనం:** మర్యాదపూర్వకంగా బహుమతులు, ఆతిథ్యం లేదా వినోద రూపంలో అందించడం అనేది అనేక దేశాల్లో సాధారణ వ్యాపార విధానం. మితంగా ఉన్నప్పుడు, సంబంధాలు ఏర్పరుచుకోవడానికి మరియు నిర్వహించడానికి ఇది ఒక ముఖ్యమైన సాధనంగా పనిచేస్తుంది. అధికంగా, లేదా అసమంజసంగా ఉపయోగించినప్పుడు, దీనిని లంచంగా భావిస్తారు. ఫేవర్ లేదా ప్రాధాన్యత ఇవ్వడం*

[3] నిర్వచనాలు చూడండి.

***కొరకు రివార్డ్ లేదా ప్రోత్సాహం వలే ఒకవేళ బహుమతి, వినోదం లేదా ఆతిథ్యం ఉద్దేశించబడ్డా, లేదా భాష్యం చెప్పినా, అప్పుడు ఈ విధానంకింద అది అనుమతించబడదు.***

3.1 Vesuvius వీటి కొరకు బహుమతులు, ఆతిథ్యం మరియు వినోదాన్ని ఉపయోగించదు:

- ఏదైనా సముచితమైన వ్యాపార ప్రయోజనాన్ని పొందడానికి;
- సముచితం కాని ఏదైనా వ్యాపార నిర్ణయాన్ని ప్రభావితం చేయడానికి;
- గ్రహీత తీర్పును మార్చడం; లేదా
- Vesuviusకు అనుకూలంగా ఉండేలా వాతావరణాన్ని సృష్టించడానికి.

3.2 బహుమతులు విధిగా బహిరంగంగా, బేషరతుగా ఇవ్వాలి, విధిగా సముచితమైన విలువ కలిగి ఉండాలి. ఆతిథ్యం మరియు వినోదం విధిగా వ్యాపారానికి సముచితంగా ఉండే స్వభావాన్ని కలిగి ఉండాలి, మరియు అందులో ఇమిడి ఉండే వారి స్థాయి మరియు సీనియారిటికి అనుగుణంగా తగిన ప్రయోజనాల కోసం మాత్రమే ఇవ్వడం మరియు అంగీకరించడం చేయాలి.

3.3 అన్ని బహుమతులు, ఆతిథ్యం మరియు వినోదం తప్పనిసరిగా Vesuvius GH&E ప్రక్రియలకు అనుగుణంగా ఉండాలి మరియు దీనికి అనుగుణంగా నమోదు చేయాలి. ఈ విధానం లేదా GH&E ప్రక్రియల నుంచి ఏదైనా వ్యత్యాసాలున్నట్లయితే పరిపాలించే పాలసీకి అనుగునంగా సీనియర్ మేనేజ్‌మెంట్ ద్వారా ముందుగా రాతపూర్వక ఆమోదాన్ని పొందాలి.

3.4 GH&E విధానాలకు అనుగుణంగా మాత్రమే ప్రజాధికారులు లేదా ప్రభుత్వ అధికారులు మరియు సంస్థలకు బహుమతులు, ఆతిథ్యం లేదా వినోదాన్ని అందించాలి.

## 4. దానాలు మరియు స్పానర్‌షిప్

***మార్గదర్శనం:** స్థానిక చారిటీలు మరియు ప్రోత్సాహాలు మరియు చట్టబద్ధమైన వాణిజ్య అండర్‌టేకింగ్‌లను స్పాన్సర్ చేయడం ద్వారా తాను పనిచేసే సమాజాలకు మద్దతు ఇవ్వడంలో Vesuvius సంఘంలో ఒక పాత్రను పోషించగలదు. అయితే, దాతృత్వ విరాళాలు మరియు స్పాన్సర్‌షిప్‌లను లంచాలకు మార్గంగా ఉపయోగించే అవకాశం ఉంది.*

4.1 మరి ముఖ్యంగా దాని స్థానిక సమాజాల్లోని Vesuvius చారిటీలకు మద్దతు ఇచ్చేటప్పుడు, సీనియర్ మేనేజ్‌మెంట్ ద్వారా ముందస్తుగా రాతపూర్వక ఆమోదం లేనట్లయితే విధిగా వినియోగదారుల మరియు/లేదా బిజినెస్ భాగస్వామ్యుల అభ్యర్థనలకు మేరకు వీటిని చేయరాదు.

4.2 ద్రవ్యరూపంలో చారిటీలకు ఇచ్చే మొత్తం దానాలు లేదా దాతృత్వ కార్యక్రమాలకు అందించే కాంట్రిబూషన్, పబ్లికేషన్ లేదా ఫండ్ రైజింగ్ ప్రోత్సాహాలు సీనియర్ మేనేజ్‌మెంట్ ద్వారా ముందస్తుగా విధిగా ఆమోదం పొందాలి.

4.3 అటువంటి సహకారానికి బహిరంగంగా అసోసియేట్ కావడానికి బదులుగా బహిరంగంగా కనిపించేవి మరియు స్పాన్సర్‌గా పాల్గొనడం వల్ల Vesuvius కొరకు వాణిజ్య లేదా కమ్యూనిటీ ప్రయోజనాన్ని కలిగించే విధంగా కనిపించే నిర్దిష్ట కారణం లేదా ఈవెంట్ స్పానర్‌షిప్ చేపట్టవచ్చు. దీనికోసం సీనియర్ మేనేజ్‌మెంట్ నుంచి విధిగా ముందస్తు ఆమోదాన్ని పొందాలి.

4.4 రాజకీయ పక్షాలకు బహుమతులు లేదా దానాలు ఇవ్వడాన్ని Vesuvius నిషేధిస్తుంది.

## 5. ఫెసిలిటేషన్ పేమెంట్‌లు

***మార్గదర్శనం:** ఫెసిలిటేషన్ పేమెంట్‌లు[4] ( దీనిని గ్రీజ్ లేదా స్పీడ్ పేమెంట్‌లు అని కూడా అంటారు) తమ పనిని చేయటానికి వారిని ఒప్పించటం లేదా వేరే పనులను చేసే ప్రక్రియను వేగవంతం చేయటానికి వారిని ఒప్పించటం కొరకు ప్రభుత్వాధికారులకు చెల్లించే చిన్న మొత్తాలను తెలియజేస్తుంది. అటువంటి చెల్లింపు వాస్తవానికి లంచాలు మరియు యు.కె. లంచగొండితనం చట్టం కింద చట్టవ్యతిరేకం.*

5.1 ఈ విధానం ద్వారా ఫెసిలిటేషన్ చెల్లింపులు నిషేధించబడ్డాయి.

5.2 ఎవరైనా వ్యక్తి అటువంటి చెల్లింపు చేయాలని బలవంతం చేసినట్లయితే, ఉదాహరణకు, ఫెసిలిటేషన్ చెల్లింపు కొరకు అభ్యర్థించడం ద్వారా ఏదైనా ఒత్తిడి లేదా భౌతికంగా బెదిరించడం లేదా భయపెట్టినట్లయితే, వారు తమకు తాము ప్రమాదంలోని నెట్టకుండా ఉండాలి మరియు అటువంటి చెల్లింపులు జరపవచ్చు.

5.3 ఫెసిలిటేషన్ చెల్లింపులు జరిపినప్పుడు (పేరాగ్రాఫ్ 5.2లో పేర్కొనబడ్డ పరిస్థితుల వల్ల), మన ఫైనాన్షియల్ రికార్డుల్లో స్పష్టంగా రికార్డ్ చేసినట్లుగా చూడటం కొరకు వెంటనే మీ స్థానిక ఫైనాన్స్ డైరెక్టర్‌కు తెలియజేయాలి.

## 6. ప్రభుత్వ అధికారులతో వ్యవహరించడం

***మార్గదర్శనం:** తన వ్యాపార కార్యకలాపాలను చేపట్టడంలో- పర్మిట్‌లు, ఐపి రిజిస్ట్రేషన్ మరియు పర్యావరణ విషయాలకు సంబంధించి Vesuvius ప్రభుత్వం, నియంత్రణ అధికారులు, ప్రభుత్వ ఏజెన్సీలు మరియు ప్రజాధికారులను కలవాల్సిన అవసరం ఉంటుంది. ఈ లావాదేవీలు పారదర్శకంగా ఉండాలి మరియు దీనిపై పనిచేసే ఉద్యోగులకు సూత్రాలు, మార్గదర్శకాలు మరియు నిబంధనలను స్పష్టం చేయడం ద్వారా సమగ్రతతో చేపట్టాలి.*

6.1 Vesuvius డైరెక్టర్, అధికారి లేదా ఉద్యోగి లేదా Vesuvius తరఫున పనిచేసే తృతీయపక్షాలు, తన విధులను ఉల్లంఘించటానికి ప్రజాధికారి/ప్రభుత్వ అధికారిని ఎన్నడూ ప్రేరేపించరాదు.

---

[4] నిర్వచనాలు చూడండి.

6.2 GH&E విధానాలకు అనుగుణంగా మాత్రమే ప్రజాధికారులు లేదా ప్రభుత్వ అధికారులు మరియు సంస్థలకు బహుమతులు, ఆతిథ్యం లేదా వినోదాన్ని అందించాలి.

6.3 Vesuvius విధిగా **రాతపూర్వక చట్టం ద్వారా**[5] ప్రజాధికారుల సేవలకు చెల్లించే పరిస్థితులు ఉంటాయి, ఉదా. కస్టమ్స్ క్లియరెన్స్‌లు లేదా పర్యావరణ రెగ్యులేటర్‌ల నుంచి సందర్శనలు. అటువంటి అధికారులు తమ చట్టబద్ధమైన మరియు నియంత్రణ విధిని పూర్తి చేయాలని మనం ఆశిస్తాం మరియు చెల్లించే ఏదైనా ఫీజుకు చట్టబద్ధత ఉంటుంది. సాధ్యమైనంత వరకు, అటువంటి పేమెంట్‌లు చేయడానికి రసీదు వంటి వాటి ద్వారా ఈ చెల్లింపుల కొరకు అవసరమైన డాక్యుమెంట్ సాక్ష్యాన్ని పొందాలి. అటువంటి అధికారులు అదనపు చెల్లింపులు లేదా బహుమతులు ఇవ్వరాదు.

## 7. ప్రచార కార్యకలాపాలు

***<u>మార్గదర్శనం:</u> మార్కెటింగ్ అనేది వ్యాపారంలో ఒక మౌలిక భాగం, మరియు దీనిని సరిగ్గా చేపట్టినట్లయితే బిజినెస్ సపోర్ట్ మరియు డెవలప్‌మెంట్ కొరకు ఇది ఒక విలువైన ఉపకరణంగా నిలుస్తుంది. అయితే, మార్కెటింగ్ అనేది వ్యాపార ఫలితాన్ని తప్పుగా ప్రభావితం చేసే ప్రయత్నంగా ఆతిథ్యం లేదా వినోదం స్వభావం కలిగిన లేదా దానికి సంబంధించినదిగా ఉండరాదు.***

7.1 Vesuvius ద్వారా వీటిని నిర్వహించేటప్పుడు:

- సంభావ్య ఖాతాదారుల కొరకు సైట్ సందర్శనలు; లేదా
- దాని ఉత్పత్తులను ప్రోత్సహించే ఘటనలు లేదా వాటి ఉపయోగం గురించి అవగాహన,

ఇవి సాంకేతికపరమైన చర్చ మరియు వ్యాపార సమాచార మార్పిడి అనేక ఏకైక ఉద్దేశ్యాన్ని కలిగి ఉండాలి. అటువంటి సందర్భాల్లో, ఏదైనా అనుబంధ ఆతిథ్యం లేదా వినోదం అనేది విధిగా బిజినెస్‌కు తగిన విధంగా ఉండాలి, ఈ విధానంమరియు GH&E ప్రక్రియలకు అనుపాతంగాను మరియు పాటించే విధంగా ఉండాలి.

## 8. బిడ్డింగ్ మరియు టెండరింగ్

***<u>మార్గదర్శనం:</u> పెద్ద కాంట్రాక్ట్‌ల కొరకు టెండరింగ్ లేదా బిడ్డింగ్- మరి ముఖ్యంగా ప్రభుత్వ సంస్థలతో- అటువంటి కాంట్రాక్ట్‌లకు ఫైనాన్షియల్ విలువ ముడిపడి ఉంటడం వల్ల అదనపు కాంప్లయన్స్ రిస్క్‌లను సృష్టిస్తుంది.***

[5] ఆచారం లేదా పద్ధతి ద్వారా కాదు

8.1 ఒకవేళ రెడ్ ఫ్లాగ్ [6], లేదా టెండరింగ్ ప్రక్రియకు సంబంధించిన పారదర్శకత లేదా నైతిక ప్రవర్తనకు సంబంధించిన ఇతర ఆందోళనలు పరిష్కరించడం లేదా సరిచేయడం చేయనట్లయితే, Vesuvius టెండరింగ్ ప్రక్రియ నుంచి ఉపసంహరించుకుంటుంది.

## 9. మార్కెట్ యాక్సెస్ (స్వాధీనాలు మరియు జాయింట్ వెంచర్‌లు)

***<u>మార్గదర్శనం:</u> Vesuvius తాను స్వాధీనం చేసుకునే కంపెనీల డైరెక్టర్లు, అధికారులు మరియు ఉద్యోగుల చర్యలకు బాధ్యత వహిస్తుంది, మరియు స్వాధీనం చేసుకున్న కంపెనీలు లేదా జాయింట్ వెంచర్ భాగస్వాముల గత చర్యలకు కూడా బాధ్యత వహిస్తుంది.***

9.1 ప్రతిపాదిత స్వాధీనత మరియు జాయింట్ వెంచర్ లావాదేవీలు అన్నింటిని, లేదా ఇతర మార్కెట్ ఎంట్రీ వ్యూహాలు, సంప్రదాయ కాంట్రాక్ట్ సంప్రదింపులు పూర్తి చేయడానికి ముందు తగిన నైతిక తగిన జాగరూకతకు గురి కావాలి.

9.2 తృతీయపక్ష సంబంధాలతో సహా స్వాధీనం చేసుకున్న కంపెనీల ప్రాథమిక కాంప్లయన్స్ రివ్యూని లావాదేవీ పూర్తయిన తరువాత సాధ్యమైనంత త్వరగా విడిగా, స్వాధీనం చేసుకున్న తేదీ తరువాత 6 నెలలు మించకుండా పూర్తి చేయాలి.

## 10. బాహ్య ఆసక్తులు

***<u>మార్గదర్శనం:</u> పబ్లిక్ అధికారులతో బాహ్య ఆసక్తులు మరియు కనెక్షన్‌లు తమంతట తాము ఒక సమస్యను సృష్టించలేరు. సంబంధం పారదర్శకంగా లేనప్పుడు మరియు సముచితం కాని ప్రభావం ఉపయోగించడం లేదా ఉపయోగించబడినట్లుగా గ్రహించినప్పుడు సమస్యలు సృష్టించబడతాయి. ప్రజాధికారులతో వ్యక్తిగత సంబంధాలు అనేవి ఆ అధికారి ద్వారా Vesuvius ప్రభావితం అయ్యే నిర్ణయాన్ని తీసుకున్నప్పుడు, అది వైరుధ్య ఆసక్తికి దారితీస్తుంది, మరియు ఇది లంచానికి కూడా దారితీయవచ్చు. Vesuvius వద్ద మీ పాత్ర మరియు బాధ్యలపై అవి ప్రభావితం చేసినప్పుడు బాహ్య ఆసక్తులు వైరుధ్యాలను కలిగించవచ్చు.***

10.1 Vesuvius ఉద్యోగులు మరియు Vesuvius కొరకు పనిచేస్తున్న ఇతర వ్యక్తులు తమ వ్యక్తిగత ప్రయోజనాన్ని సాధించడానికి వారి పొజిషన్‌ని దుర్వినియోగం చేయరాదు.

10.2 Vesuvius ఉద్యోగులు మరియు Vesuvius కొరకు పనిచేస్తున్న ఇతర వ్యక్తలు బాహ్య ఆసక్తుల ప్రక్రియకు అనుగుణంగా Vesuviusకు ఇవి ప్రకటించాల్సి ఉంటుంది:

- వారికి ఉండే ఏవైనా బాహ్య ఆసక్తులు[7]; మరియు

[6] నిర్వచనాలు చూడండి.

[7] నిర్వచనాలు చూడండి.

- ప్రజాధికారులు లేదా ప్రభుత్వాధికారులతో ఉండే అన్ని సంబంధాలు

తద్వారా ఏదైనా వైరుధ్యాలను అర్థం చేసుకోవచ్చు మరియు నిర్వహించవచ్చు.

## కాంప్లయన్స్ మరియు పర్యవేక్షణ

ప్రతి బిజినెస్ యూనిట్ లేదా గ్లోబల్ ఫంక్షన్ ఈ విధానం అమలు చేయడానికి మరియు వారి బాధ్యత కింద ఉద్యోగుల విషయంలో దాని అవసరాలను అమలు చేయడానికి బాధ్యత వహిస్తుంది.

పేమెంట్‌ల ఆమోదం, బహుమతులు మరియు వ్యయాలు విధిగా GH&E ప్రక్రియలకు అనుగుణంగా ఉండాలి. అంతర్గత ఆడిట్ విధానం మరియు GH&E ప్రక్రియల అమలు మానిటర్ చేస్తుంది మరియు కాంప్లయన్స్‌ని టెస్ట్ చేస్తుంది. ఏదైనా ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి గ్రూపు లీగల్ డిపార్ట్‌మెంట్ కూడా లభ్యం అవుతుంది.

## ఈ విధానం ఉల్లంఘనలు లేదా సంభావ్య ఉల్లంఘనలు

Vesuvius నైతిక విలువలకు అనుగుణంగా మరియు ఏదైనా పాటింపు ఉల్లలంఘునకు సంబంధించిన ఆందోళనలు లేదా అనుమానాన్ని నివేదించడంతో సహా అనువర్తించే చట్టాలను పాటించడం ద్వారా వ్యాపారాన్ని నిర్వహించడానికి ఉద్యోగులు అందరూ కూడా వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలి. ఆందోళనలను మీ లైన్ మేనేజర్, లీగల్ టీమ్‌కు నివేదించవచ్చు లేదా ఉద్యోగి ఆందోళన హెల్ప్‌లైన్ (స్పీక్ అప్) ద్వారా గోప్యంగా నివేదించవచ్చు.

తదుపరి వివరాలు Vesuvius స్పీక్ అప్ విధానంలో ఉన్నాయి.

## శిక్షణ / తదుపరి మార్గదర్శకత్వం

ఎంపిక చేయబడ్డ ఉద్యోగులు విధానం మరియు నియంత్రణ నేపథ్యం (వాస్తవిక ఉదాహరణతో వివరించబడింది) వివరించే శిక్షణకు హాజరు కావాల్సి ఉంటుంది మరియు ఈ విధానంలో పేర్కొనబడ్డ సమాచారాన్ని అనుబంధీకరించే ఆన్‌లైన్ ట్రేనింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేయాల్సి ఉంటుంది. ఒకవేళ మీరు ఎంపిక కానట్లయితే అయితే ట్రేనింగ్ పొందాలని అనుకున్నట్లయితే, దయచేసి మీ ఫైనాన్స్ హెడ్‌ని లేదా లీగల్ డిపార్ట్‌మెంట్‌లోగల ఎవరైనా సభ్యుడిని సంప్రదించండి.

## ప్రశ్నలు

ఈ విధానానికి సంబంధించి ఒకవేళ మీకు ఏవైనా సందేహాలున్నట్లయితే, దయచేసి మీ లైన్ మేనేజర్‌ని, కంట్రీ ఫైనాన్స్ హెడ్ లేదా లీగల్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఏ వ్యక్తినైనా సంప్రదించండి.

## <u>అనుబంధం 1 - నిర్వచనాలు</u>

**లంచం** అనేది:

- ఏదైనా ప్రయోజనం, ఆర్థిక లేదా మరోవిధంగా ....
- వాగ్దానం చేయడం, ఆఫర్ చేయడం లేదా ఏదైనా ఇవ్వడం ....
- వారిని ప్రభావితం చేయడానికి ....
- సముచితం కాని పని లేదా కార్యకలాపాన్ని చేయడానికి ....
- వారి అధికారిక సామర్థ్యంలో ....
- వ్యాపారాన్ని పొందడం లేదా కొనసాగించే ఉద్దేశ్యం కొరకు ....
- లేదా ఆ విధంగా చేయడం కొరకు వారికి బహుమానం ఇవ్వడం.

లంచం అనేది డబ్బు రూపంలోనే ఉండాల్సిన అవసరం లేదు. గ్రహీత కొరకు ఏదైనా ప్రయోజనాన్ని సృష్టించే దానిని లంచంగా పేర్కొంటారు- ఉదా. విలాసవంతమైన వినోదం, ఖాతాదారుడి కుమారుడు లేదా కుమార్తెకు ఉద్యోగం ఇవ్వడం, ప్రభుత్వ అధికారి అనుకూల దాతృత్వ సంస్థకు డొనేషన్ చేయడం. <u>ఈ ప్రయోజనం అనేది హ్యాండోవర్ చేయాల్సిన అవసరం లేదు - ఆఫర్ చేయడం లేదా వాగ్దానం చేయడం సరిపోతుంది.</u>

**ప్రజాధికారి / ప్రభుత్వ అధికారి** అనే వ్యక్తి:

- నియామాకం లేదా ఎంపిక ద్వారా చట్టపరమైన, పరిపాలనాపరమైన లేదా న్యాయమైన స్థానాన్ని కలిగి ఉంటాడు; లేదా
- దేశం లేదా ప్రభుత్వం తరుఫున బహిరంగ సభను నేరుగా నిర్వహించడం (లేదా ఇటువంటి దేశం లేదా ప్రదేశం యొక్క ఏదైనా సబ్ డివిజన్), లేదా ఆ దేశం లేదా ప్రదేశం (లేదా సబ్‌డివిజన్)లో ఏదైనా పబ్లిక్ ఏజెన్సీ లేదా పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ ద్వారా పరోక్షంగా, లేదా
- అంతర్జాతీయ ప్రజా సంస్థ అధికారి లేదా ఏజెంట్ (ఉదా. ఐక్యరాజ్య సమితి), లేదా
- ప్రభుత్వ యాజమాన్యత కలిగిన వ్యాపారానికి చెందిన ఉద్యోగి (ఉదా. రాష్ట్ర ప్రభుత్వ సంస్థ ఉద్యోగి), లేదా
- ఏదైనా రాజకీయ పార్టీ, రాజకీయ పార్టీ అధికారి, మరియు రాజకీయ కార్యాలయానికి చెందిన అభ్యర్థి; లేదా
- ప్రభుత్వ అధికార ఎవరైనా బంధువులు.

**తృతీయపక్షం**: Vesuvius తరఫున Vesuvius కొరకు సేవలు అందించే ఎవరైనా వ్యక్తి, వ్యక్తులు లేదా సంస్థను తృతీయపక్షంగా నిర్వచిస్తారు. ఇందులో సేల్స్ ఏజెంట్‌లు, డిస్ట్రిబ్యూటర్‌లు, కన్సల్టెంట్‌లు/ఎడ్వైజర్‌లు మరియు ఇతర మధ్యవర్తులు, కాంట్రాక్టర్‌లు మరియు సబ్‌కాంట్రాక్టర్‌లు ( మరియు ప్రభుత్వ మరియు పబ్లిక్ సంస్థలు) చేర్చబడతారు.

**ఫెసిలిటేషన్ పేమెంట్‌లు** అనేవి ప్రభుత్వ అధికారి లేదా ఏజెన్సీ ద్వారా చేయాల్సిన రోజువారీ కార్యకలాపాన్ని చేయడానికి లేదా వేగవంతం చేయడం కొరకు చేయబడే చెల్లింపులు. (ఉదా. లైసెన్స్‌లు లేదా పర్మిట్‌లు, కస్టమ్స్ ద్వారా గూడ్స్ ప్రాసెస్ చేయడం.) వీటిని “గ్రీజ్” లేదా “స్పీడ్” పేమెంట్‌లు అని కూడా అంటారు.

**బాహ్య ఆసక్తులు:** వ్యక్తి, ప్రయివేట్, బిజినెస్, దాతృత్వం లేదా Vesuvius కంపెనీ  ఉద్యోగి లేదా ఆఫీసర్ రాజకీయ ఆసక్తి (లేదా దగ్గర కుటుంబసభ్యుడు లేదా బిజినెస్ అసోసియేట్) Vesuviusకు వారి బాధ్యతలకు వెలుపల ఉండేవి. ఉదాహరణకు:

- బిజినెస్ లేదా కంపెనీ యజమాన్యత/డైరెక్టర్‌షిప్
- ఒక నిర్దిష్ట స్వచ్ఛంద సంస్థ, రాజకీయ సమాజం లేదా వ్యాపార సంఘం కొరకు పనిచేయడం/మద్దతు ఇవ్వడం
- ప్రభుత్వ అధికారితో రిలేషన్ లేదా సంబంధం.